జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు : 14






2 లో..

## ఇసుకను అభివృద్ధి పనులకు వాడండి



# "పోషణ మాసం" ఉత్సవాలను వినూత్నంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

"పోషణ మాసం" ఉత్సవాలను వినూత్నంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. "పోషణ మాసం" పై శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ, సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతిరోజు వివిధ స్థాయిలలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాలలో భాగంగా పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించడం, పిల్లల లో లావు (ఒబేసిటీ) ఎక్కువ బరువును తగ్గించే ఆహారంపై అవగాహన కల్పించడం,పిల్లలకు పోషణ ఆహారంలో మగవారిని భాగస్వామ్యం చేయడం, స్థానిక వంటకాలను ప్రోత్సహించడం, పిల్లలు ఆడుకునేందుకు స్థానికంగా దొరికే చెక్క బొమ్మలు, కర్ర బొమ్మలు, మట్టితో తయారు చేసిన బొమ్మల వాడకం, వినియోగం, పౌష్టికాహార మిషన్ కింద వందరోజుల ప్రణాళికను రూపొందించడం, యోగ చేయడం, రక్తహీనత ...మిగతా 2లో



## రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అభివృద్ధి చెందాలి

2 లో..

నేను ఎటువంటి రాజకీయ నిర్ణయం తీసుకోలేదు

కనకదుర్గమ్మ సాక్షిగా తనపై వస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాను

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టీకరణ

రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అభివృద్ధిలో దూసుకుపోవాలని విజయవాడ కనకదుర్గాదేవిని మొక్కుకున్నట్లుగా కాంగ్రెస్ నాయకుడు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు

# ఆరోగ్యవంతమైన మహిళ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**చివ్వెంల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**

ఆరోగ్యవంతమైన మహిళ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.శుక్రవారం చివ్వెంల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,అంగన్వాడీ కేంద్రం,మినీ గురుకుల పాఠశాలలను సందర్శించారు.పోషణ మాసం-2025 కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు నిర్వహిస్తున్న మెన్స్ స్ట్రీమింగ్ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చివ్వెంల మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.అధిక పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ఇంట్లో ఉన్న పిల్లలకు,గర్భిణీలకు, బాలింతలకు ప్రతిరోజు ఇచ్చేవిధంగా భర్తలకు,తండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ...మిగతా 2లో



## 24 గేట్ల ద్వారా కొనసాగుతున్న వరద ప్రవాహం

సాగర్ జలాశయం నీటిమట్టం 587.20 అడుగులుగా ఉంది

ప్రాజెక్టుకు 2,81,174, క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుంది



10 లో..

# రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అభివృద్ధి చెందాలి

## నేను ఎటువంటి రాజకీయ నిర్ణయం తీసుకోలేదు

### కనకదుర్గమ్మ సాక్షిగా తనపై వస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాను

### కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టీకరణ



సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) : రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అభివృద్ధిలో దూసుకుపోవాలని విజయవాడ కనకదుర్గాదేవిని మొక్కుకున్నట్లుగా కాంగ్రెస్ నాయకుడు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. గురువారం రోజు ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి గుంటూరు వెళ్లారు. శుక్రవారం ఉదయం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని రాజగోపాల్ రెడ్డి తన అనుచరులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు రాజగోపాల్ రెడ్డికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆయన మీడియా ముందు మాట్లాడుతూ తనపై కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారనీ వాటిని నమ్మవద్దని కోరారు. తాను ఎటువంటి రాజకీయ నిర్ణయం తీసుకోలేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లుగా తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండేందుకే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని వివరించారు. ఆయన వెంట మునుగోడు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

5 సంవత్సరాల లోపు పిల్లలకు మెదడు అభివృద్ధి చెందే దశలో ఉంటుంది కాబట్టి మూడు నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఏమి నేర్పిస్తే భవిష్యత్తు అంతా అదే గుర్తుంటుందని,నిర్లక్ష్యం చేయకుండా వారికి మంచి పోషక ఆహారం ఇస్తూ మంచి విషయాలు నేర్పించాలని సూచించారు.ఆర్ బి ఎస్ కే డాక్టర్లు పిల్లలకు ఆరోగ్య పరిక్షలు చేస్తున్నారా.ఎంతమంది గర్భిణీలు,బాలింతలు ఉన్నారు.అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అంగన్వాడి పిల్లలతో వారి పేర్లు,శరీర భాగాల పేర్లు,గ్రామం,జిల్లా పేర్ల గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ –సుశక్త్ పరిహార్ అభియన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.వైద్యాధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసినప్పుడు ఎనిమియా సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి అంగన్వాడీల ద్వారా ప్రత్యేక పోషక ఆహారం అందే విధంగా చూడాలని సూచించారు.స్టాప్ హాజరు వివరాలు,ఏ యన్ సి రిజిస్టర్,మెడిసిన్స్ అదేవిధంగా హై రిస్క్ కేసెస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ డి డి క్యాలెండరు పరిశీలించి ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగే లా క్షేత్ర స్థాయి లో ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు.అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ మినీ గురుకుల బాలికల పాఠశాల సందర్శించారు.ఈ సందర్భంగా రెండో తరగతి విద్యార్థులను తెలుగు సబ్జెక్టు చదివించగా చక్కగా చదవడంతో పాటు, రైమ్స్ వచ్చా అని అడగగా అభినయంతో సహా రైమ్స్ పాడడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్టల్ బాగుంటుందా భోజనం మంచిగా పెడుతున్నారా అలాగే చదువు బాగా చెబుతున్నారా తెలుసుకున్నారు.

# “పోషణ మాసం” ఉత్సవాలను వినూత్నంగా నిర్వహించాలి





(మొదటి పేజీ తరువాయి)

తగ్గించడం, గ్రామ ,వార్డు సభల నిర్వహణ, కిచెన్ గార్డెన్ల పెంపకం, కూరగాయల పెంపకం, పోషణ వాటికల నిర్మాణం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, హైజీన్, తాగునీరు, పరిశుభ్రత వంటి కార్యక్రమాలపై వివిధ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు పలు కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలలో మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు, వైద్య ఆరోగ్యశాఖ, డిఆర్డిఏ, వ్యవసాయ, రెవెన్యూ, హార్టికల్చర్, ఆర్డబ్ల్యూఎస్, స్వయం సహాయక మహిళా సంఘాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, పంచాయతీ, మున్సిపాలిటీలు భాగస్వామ్యం కానున్నాయి. గత సంవత్సరం జిల్లాలోని దేవరకొండ తో పాటు, వివిధ ప్రాంతాలలో పోషణ మాసాన్ని వినూత్నంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం సైతం పోషణ మాసం కింద వినూత్న కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేకించి సిడిపివోలు అంగన్వాడీలలో కిచెన్ గార్డెన్ ల పెంపకంపై దృష్టి సారించాలని, సొంత భవనాలు ఉన్న 625 అంగన్వాడీ కేంద్రాలలో కనీసం 425 కేంద్రాలలో కిచెన్ గార్డెన్ పెంచాలని, ఇందుకు అవసరమైన మొక్కలను స్థానిక ఏపీఎంల ద్వారా తీసుకోవాలని, అవసరమైతే విత్తనాలను సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రహరీలు లేని అంగన్వాడీలకు బయో కంచె ఏర్పాటు చేయాలన్నారు. పోషణ వాటికలను పెంచాలని, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ కేంద్రాలకు భవనాల కై స్థలాలను గుర్తించాలని చెప్పారు. స్థానిక శాసనసభ్యుల సహకారంతో సిడిపివోలు ఒక రోజు పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో నిర్వహించే గ్రామైక్య సంఘాల సమావేశాలలో ఇతర శాఖల తో పాటు, ఐసిడిఎస్, అంగన్వాడి కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు ఉండేలా చూడాలని, ఈ సమావేశాలలో ఆర్ బి ఎస్ కె ల గురించి మాట్లాడలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పోషణ మాసం సందర్భంగా పిల్లలకు నిర్వహించే పరీక్షలు, తదిత అంశాలపై వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కిచెన్ గార్డెన్లలో పెంచే కూరగాయలు, మొక్కలపై అవగాహన కల్పించారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణకు తమ శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ కు అవసరమైన కిచెన్ గార్డెన్ ల పెంపకం తదితరు అంశాలపై డిఆర్డిఏ ద్వారా సహకార అందిస్తామని డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తెలుపగా, మహిళా సిస్ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి పోషణ మాసం ప్రాధాన్యతను, రోజువారి నిర్వహించే కార్యక్రమాల షెడ్యూల్ ను సమావేశానికి తెలియజేశారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను ఆమె సమావేశానికి వెల్లడించారు. ఈ సందర్భంగా పోషణ మాసం పై రొపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి, సిడిపివోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ లో పూడుక ద్వారా తీసిన ఇసుకను అభివృద్ధి పనులకు వాడండి

### వంగమర్తి ఇసుక రీచ్ లో పూడిక తీసిన ఇసుకను ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి పనులకు వినియోగించుకునేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం

### కమిటీ చర్చించి ఐదున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను రాష్ట్రంతో పాటు, జిల్లాలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకునేలా నిర్ణయం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): వంగమర్తి ఇసుక రీచ్ లో పూడిక ద్వారా తీసిన 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు,ఇతర అభివృద్ధి పనులకు వినియోగించుకునేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం తీర్మానించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత మే నెలలో నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో వంగమర్తి ముంపు ప్రాంతంలో సుమారు 8 లక్షలు ఇసుకను పూడిక తీత ద్వారా తీసుకొని ఇరిగేషన్ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అయితే ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఈ ఇసుకను ఇప్పటివరకు వినియోగించుకోనందున దాన్ని సద్వినియోగం చేసుకునే విషయమై కమిటీ చర్చించి ఐదున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను రాష్ట్రంతో పాటు, జిల్లాలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకునేలా నిర్ణయం తీసుకుంది. ఈ ఇసుకను టీజీఎండీసీకి బదలాయించడం ద్వారా టీజీఎండిసి నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, సాండ్ బజార్ కు కేటాయించేలా తీర్మానించారు. దీంతో పాటు జిల్లాలో మరో ఐదు ఇసుక రీచ్ ల ను గుర్తించి వాటి ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఇచ్చేందుకు సమావేశం చర్చించింది. బ్రాహ్మణపల్లి తాండ, వావిల్ కోల్ రీచుల నుండి డిండి, చందంపేట, పెద్దవూర, పీఏ పల్లి, కొండమల్లేపల్లి మండలాలలోని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరాకు తీర్మానించింది. కనగల్ మండలం ఎం. గౌరారం నుండి అనుముల, గుర్రంపోడు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, కనగల్ మండలాలలోని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకనిచ్చేందుకు నిర్ణయించింది. వంగమర్తి, చిత్తలూరు మూసి ఎగువ ప్రాంతం నుండి తీసిన ఇసుకను కేతేపల్లి, కట్టంగూర్, నకిరేకల్, మండలాలలో ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకనివ్వాలని నిర్ణయించారు.

# తెల్లబెల్లిపాఠశాలకు సీసీ కెమెరాలు బహుకరణ.



**నడిగూడెం, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఖమ్మం జిల్లాకు చెందిన సాఫ్ట్ వేర్ అధినేత బత్తినేని రాకేష్ దాతృత్వంతో గ్రామానికి చెందిన కొల్లు సురేష్ కుమార్ ఐపీఎస్ సౌజన్యంతో 75 వేల రూపాయల విలువగల 8 సిసి కెమెరాలు, 20 వేల రూపాయల విలువైన కెంట్ వాటర్ ఫిల్టర్, విద్యార్థులకు జెర్సీలు, బ్యాగులు, గొడుగులను శుక్రవారం అందించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జిల్లపల్లి పద్మావతి మాట్లాడుతూ బత్తినేని రాకేష్ కు పాఠశాలకు వారంధించిన సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ జీవితంలో విజయానికి దగ్గర దారి విద్య మాత్రమేనని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని కోరారు. తాను కూడా ఈ గ్రామంలోని ఇదే పాఠశాలలో నేలపై కూర్చొని చదువు అభ్యసించి గురువులు నేర్పిన క్రమశిక్షణతో, పట్టుదలగా చదువుకొని ఈ స్థాయికి ఎదిగానని చెప్పారు. దాత బత్తినేని రాకేష్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లాంటి కంప్యూటర్ కోర్సులను నేర్చుకొని మీరు కూడా మంచి ఉన్నత ఉద్యోగాలు పొందాలని, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని చెప్పారు.డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి కొల్లు నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని మెరుగైన భవిష్యత్తు నిర్మించుకోవాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ బృందం బత్తినేని రాకేష్ ,బత్తినేని ప్రకాష్ ల తండ్రిగారైన బత్తినేని నాగప్రసాద్, కొల్లు సురేష్ కుమార్ కొల్లు నాగలక్ష్మి గార్లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ వేర్ అధినేత సతీష్ మాజీ సర్పంచ్ దేవబత్తిని వెంకట నరసయ్య చౌక్కా బాబురావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, వెంకటరమణ,వేముల సైదులు,యాదగిరి, శ్రీహరి,కొంపెల్లి శ్రీనివాసరావు, సీతారామయ్య,సరళ దేవి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి.స్వరూప సి ఆర్ పి రామారావు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు...

# ఆలేరు బ్రాంచ్ ఎస్ సి ఆర్ ఎం యు ఆధ్వర్యంలో మహాధర్నా

ఆలేరు, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం జనవరిలో ప్రకటించిన 8వ వేతన సవరణ సంఘం అమలులో జరుగుతున్న




అసాధారణ జాప్యాన్ని నిరసిస్తూ, 1968 సెప్టెంబర్ 19న కనీస వేతనం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకుంటూ, శుక్రవారం ఆలేరు పట్టణంలోని బ్రాంచ్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రాంచ్ గౌరవ చైర్మన్ కామ్రేడ్ బి. తిరుపతిరావు, బ్రాంచ్ సెక్రటరీ దేవరాజు ఎలేందర్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా ధర్నా లో వారు మాట్లాడుతూ . ఉద్యోగుల శ్రమకు తగిన ఫలితం అందడం లేదు. 1968లో ఎర్రజెండా నీడలో ఎందరో కార్మికులు చేసిన పోరాటం వలననే నేడు కనీస వేతనం సాధ్యమైంది. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ నేడు మళ్ళీ ఉద్యమం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. బ్రాంచ్ సెక్రటరీ దేవరాజు ఎలేందర్ మాట్లాడుతూ వెంటనే 8వ వేతన సవరణ సంఘాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి, ఉద్యోగులకు లాభదాయకమైన ఫిట్‌మెంట్ ఫ్యాక్టరు ఇవ్వాలని, ఇతర పెండింగ్ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల క్షీరాభిషేకం



**రైతు బాంధవుడు బి ఎల్ ఆర్ అంటూ సంబరాలు**

**దామరచర్ల, సెప్టెంబర్ 19,( ప్రజాజ్యోతి ):**

రైతుల సంక్షేమం కోసం రెండు కోట్ల రూపాయలు విరాళామందించిన రైతు బంధువుడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అంటూ దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ధనావత్ సిద్దునాయక్ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి – అద్దంకి రహదారిపైకి పెద్ద ఎత్తున చేరుకున్న కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సిద్ధూ నాయక్ మాట్లాడుతూ యూరియా కోసం రైతులు పడుతున్న బాధలను తన బాధలుగా భావించి, కుమారుడి వేడుకలను రద్దు చేసుకొని ఆ డబ్బులను రైతు సంక్షేమం కోసం అందజేయడం హర్షనీయమన్నారు. లక్ష మంది రైతులకు బస్తా యూరియా ఉచితంగా అందజేయాలని, మిగిలిన పైకాన్ని రైతు సంక్షేమం కోసం వినియోగించాలని కోరటం ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. అటువంటి వ్యక్తిపై పది సంవత్సరాలు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరాధారమైన అసత్య ఆరోపణలు చేయటం అవగాహన రాహిత్యమన్నారు. తనపై చేసిన ఆరోపణ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని బిఎల్ఆర్ సవాలు విసిరారని, సవాలు స్వీకరించే దమ్ము లేని నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ నాయకులు ఉపేక్షించరని, సరైన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ధీరావత్ రవితేజ, తాజా మాజీ సర్పంచ్ బంటు కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలం వేణు యాదవ్, కే నాగునాయక్, ఓర్సు వెంకటేశ్వర్లు, కర్ణం మోహన్ రెడ్డి, వంశీ నాయక్, రూపావత్ శివచరణ్, పరిగి సురేష్,లావూరి సైదా నాయక్, కోటిరెడ్డి, సుభాని,గాలీబ్ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించే వరకు సిపిఎం పోరాటం

## ఈ ప్రాంత చెరువులు నింపి సాగునీరందించాలి

## సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో నేతల నిర్ణయం




**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) : రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగునీటిని అందించే వరకు సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ నేతలు స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు చెందిన సిపిఎం జిల్లా కమిటీ నాయకులు రాచకొండ ఎత్తిపోతల పథకం, శివన్న గూడెం ప్రాజెక్టు లపై శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం సాగునీరు లేక ఎన్నో దశాబ్దాలుగా రైతులు పంటలు పండించుకోలేకపోతున్నారని తెలిపారు. సాగునీటి లేకపోవడంతో వచ్చిన ఇబ్బందులతో వ్యవసాయ రంగాన్ని వదిలి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటున్నారని తెలిపారు. ఇంకా ఈ ప్రాంత ప్రజలు ఎన్ని సంవత్సరాల పాటు సాగునీటి కోసం ఎదురు చూడాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. తక్షణం కృష్ణ జలాలతో శివన్న గూడెం ప్రాజెక్టును పూర్తి చేయాలని అక్కడి నుంచి రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ఈ ప్రాజెక్టుల కోసం సర్వేలు పూర్తి చేసి డిపిఆర్ ని ఆమోదించాలని, నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సాగునీటి కోసం చేపట్టే ఉద్యమాల కు రూపకల్పన చేయనున్నట్లుగా వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుంటూరు శ్రీనివాసాచారి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, మల్లేపల్లి లలిత, రాగీరు కిష్టయ్య, రెండు మండలాల సిపిఎం కార్యదర్శిలు గంగాదేవి సైదులు దూడ యాదిరెడ్డి, చింతకాయల నరసింహ, పిట్ట రాములు, జనిగల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తి నారి కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

**భువనగిరి,సెప్టెంబర్ 19**

(ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణంలోని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో "స్వస్తి నారి స్వ శక్తి పరివార్ అభియాన్ కార్య క్రమాన్ని ప్రారంభించిన భువనగిరి,మునిసిపల్ కమీషనర్ రామలింగం,ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ శిల్పిని మాట్లాడుతూ ప్రతి మహిళలు,ఈ ఆరోగ్య సేవలను వినియోగించుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆమె పిలుపునిచ్చారు.అధిక రక్తపోటు (హై బీపీ), మధు మేహం (షుగర్),ఓరల్ క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు.క్షయ వ్యాధి (టిబి) పరీక్షలు చేయడం, సికెల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించడం సికెల్ సెల్ డిసీజ్ కార్డుల,జారీ, కౌన్సెలింగ్ అందించడం. జరుగుతుందని అన్నారు.అదేవిధంగా గైనకాలజీ,నేత్ర,ఈఎన్టీ, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్,సర్జన్ మొదలైన వైద్యులు,శిబిరాల్లో పరీక్షలు నిర్వహించడం యువత, మహిళలకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయి. రక్తహీనత నివారణకు అవసరమైన జాగ్రత్తలపై యుక్తవయస్కులైన అమ్మాయిలకు అవగాహన కల్పించడం, పలు ఆరోగ్య పరమైన అంశాలపై యువతకు చైతన్యం కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు అలాగే .కేవలం ప్రభుత్వ ఆసుపత్రులు మాత్రమే కాకుండా ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతాయని అన్నారు మహిళల ఆరోగ్యమే లక్ష్యంగాఈ కార్యక్రమం విస్తృతంగా కొనసాగనుందని తెలిపారు.కార్యక్రమం లో డా,ప్రీతీ స్వరూప్ డా,శ్రీలక్ష్మి డెంటిస్ట్ డా నిరోషా,డా,నీతిష ఎం ఓ ఎస్ డా పాండు బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ భద్రత బలగాలను ఎస్ పి ఎఫ్ కు అప్పగించాలని వినతి పత్రం



**నాగార్జున సాగర్,సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కు అప్పజెప్పాలని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు చైర్మన్ బిపి పాండే కు నందికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ హిరేకార్ రమేష్ జి వినతి పత్రం సమర్పించారు.నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన కె ఆర్ ఎం బి చైర్మన్ బిపి పాండే,కెఆర్ ఎంబి సభ్యులు కేకే జాంగ్డిడ్ లకు శుక్రవారం విజయ విహార్ వసతి గృహంలో వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఎస్ పి ఎఫ్ బలగాలుతో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పటిష్టమైన భద్రతను కల్పించారని సుమారు ఒక సంవత్సరం నుండి కేంద్ర సాయుధ బలగాలు భద్రత కల్పించుట పై చైర్మన్ ను కలిసి తక్షణమే విశాఖపట్నం బెటాలియన్ సిఆర్ పి ఎఫ్ బలగాలను ఉపసంహరించాలని, ఆయన కోరినట్లు తెలిపారు,నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతా విభాగాన్ని తెలంగాణ ఎస్ పిఎఫ్ బలగాలకు భద్రత అప్పజెప్పాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు,ఈ సందర్భంగా చైర్మన్ దీనిపై సానుకూలంగా స్పందించి పూర్తి విచారణ చేసి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కే ఆర్ఎం బి సభ్యులు కేకే జాంగ్డిడ్,కెఆర్ఎంబి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు సాగర్ డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారాం,ఏ ఈ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాయి గూడెం గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**ఆలేరు, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయి గూడెం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బిజెపి మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ ద్వారా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. పరిశుభ్రతతో ప్రజలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా జీవించగలరు అని తెలిపారు. సెప్టెంబర్ 17 ప్రధాని మోదీ జన్మదినం నుండి 15 రోజులపాటు సేవా కార్యక్రమాలు కొనసాగనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శేషత్వ అమరేందర్, కార్యదర్శులు బైరి మహేందర్, కట్టా అమరేందర్ రెడ్డి, మండల కోశాధికారి కుండే గణేష్, మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన, నాయకులు చింత కింది శ్రీధర్, భీమగాని సంపత్, జి.శివకృష్ణ, గడ్డమీద సందీప్, కిషోర్, జి.పరశురాములు, శివసంతోష్ పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

నాంపల్లి, సెప్టెంబర్,19(ప్రజా జ్యోతి):రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని నాంపల్లి సింగిల్విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాంపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొంతకాలంగా రైతులకు యూరియా కొరతగా మారింది. ప్రాథమిక సహకార వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో ఉన్న సందర్భంలో సంస్థలో డబ్బులు ఉన్నా లేకున్నా బయట వడ్డీలకు తీసుకువచ్చి రైతులకు యూరియా కొరత లేకుండా చేశామన్నారు.తమ పదవి కాలం గత నెల ఆగస్టు 14న ముగిసింది. తమ సమయకాలం పొడిగించారు. కానీ తమకు చెక్ పవర్ లేనందున డీడీలు తీసే అధికారం తమకు లేదని తెలిపారు. ప్రభుత్వం యూరియా బాధ్యతలు ప్రత్యేక వ్యవసాయ అధికారులకు అప్పగించింది. యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు ఎరువుల దుకాణం వద్దకు చేరుకొని, రైతులు ఒక్క బస్తా యూరియా కోసం గంటల తరబడి ఎర్రటి ఎండలు సైతం లెక్కచేయ కుండా ఆగ్రో సేవా కేంద్రాల వద్ద క్యూ లైన్లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రైతుల యూరియా కష్టాలను తీర్చాలని కోరారు.



# దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర : ఎమ్మెల్యే మందుల సామెల్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 19,(ప్రజా జ్యోతి):**



దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు.డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగ భవనంలో నిర్వహించిన ఈ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా, మండలానికి చెందిన 13 మంది ప్రతిభావంతులైన మండల ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఉపాధ్యాయుల పట్ల అభినందనలు తెలుపుతూ,వారు సమాజానికి,విద్యార్థులకు మానవతా విలువలు మరియు నాణ్యమైన విద్య అందించడంలో కీలక పాత్ర వహిస్తున్నారని అన్నారు. సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువుకి ఇచ్చారని గురువు గొప్పతనాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి చాటి చెప్పారని ఆయన సేవలు మరువలేనివి కొనియాడారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ఉపాధ్యాయులు ఉత్సాహంతో భవిష్యత్ తరాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ దయానంద్,మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మహిళ కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,మండల అధ్యక్షుడు గోవర్ధన్, జిల్లా నాయకులు రేగటి రవి,సంవిధాన్ మండల అధ్యక్షుడు మాచర్ల అనిల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్,పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, పెద్దబోయిన అజయ్, కొండ రాజు,దాసరి శ్రీను, కళకోట్ల మల్లేష్, గంగరాజు,వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల అధ్యక్షులు,ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు గురుకుల పాఠశాల విద్యార్థులు

**ఖోఖో,వాలీబాల్,కబడ్డీ,క్రీడా పోటీలకు ఎంపిక**

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)**

తిరుమలగిరి సాగర్ మండలంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి పోటీలలో నిడమనూరు మండలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు (బాలికలు) ప్రతిభను చాటారు.డివిజన్ స్థాయి బాలికల అండర్ 17 విభాగంలో ఖో ఖో పోటీలలో రోహిణి,నికిత,సోనీ కరుణ మొదటి బహుమతి సాధించారు.జిల్లా స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు రోహిణి,కరుణ,సాయి అభిజ్ఞ,జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు చిన్నారి ఎంపికైంది.అంతకుముందు జరిగిన అండర్ 17మండల స్థాయి కబడ్డీ పోటీలలో రెండవ బహుమతి సాధించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు.



# దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులకు కీలక పాత్ర



**నడిగూడెం, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి):**

ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి బాధ్యత మరింత పెరుగుతుందని, చిత్తశుద్ధితో, అంకుటిత దీక్షతో విధులను నిర్వహించిన వారికి మాత్రమే ఈ అవార్డులు లభిస్తాయని దేశ నిర్మాణంలో ఉపాధ్యాయ పాత్ర అత్యంత కీలకమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం నడిగూడ మండల కేంద్రంలో మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని స్థానికంగా ఏర్పాటుచేసిన సన్మాన సభలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటంలో క్రమశిక్షణతో ఉంచడంలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న పాత్ర ఎనలేనిది అన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనందున విలువలను పెంపొందించడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలన్నారు. విద్యార్థులు వివిధ రంగాలలో రాణించేందుకు వారిని ఉన్నత స్థాయికి చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎప్పటికీ మరువలేరన్నారు. సమాజంలో గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తి అందరికీ లభించదని అన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నేర్చుకున్న విజ్ఞానాన్ని విద్యార్థులకు పంచి వారి పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలైన కృష్ణవేణి, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు పద్మావతి, సుధాకర్, చైతన్య, అక్షపతి, అహల్య దేవి, ప్రమీల, వెంకటేశ్వర్లు, ఎం పద్మావతి, శ్రీనివాస్, చంద్రకళ, నాగమణి, జ్యోతి, బి నాగమణి, పర్వతాలు, అనిత, మీర్జా షాకీర్ అలీ బేగ్, ఇమ్రాన్ బేగం లను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు కూడా వృత్తిపరంగా తమ అనుభవాలను తెలియజేశారు.

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి



**నాంపల్లి, సెప్టెంబర్,19(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బీజేపీ మండల అధ్యక్షుడు దాచేపల్లి నరసింహ అన్నారు. శుక్రవారం సేవా పక్వాడా ఉత్సవాల్లో భాగంగా బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాలు మరియు క్రమశిక్షణ అనే అంశాల మీద వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్దాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామజిక బాధ్యతభావం పెంపొందించిండమే ఈ పోటీల ప్రధాన ఉద్యేశ్యం అన్నారు. యువతలో వికసిత్ భారత్ భావనను మలుపుతిప్పేలా సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ కార్యక్రమాలు తొడ్పాడుతాయన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన రావ్, నాయకులు పొలగోని నాగరాజు, నాంపల్లి శంకర్, మారేపాకుల శివ, నాంపల్లి శివ,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పసునూరు తెలంగాణ మోడల్ కాలేజీలో ఫ్రెషర్స్ డే

**నాగారం సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ మోడల్ కాలేజీలో శుక్రవారం నాడు ప్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నాగారం మండల ఎంఈఓ వాసం ప్రభాకర్ మరియు నాగారం మండల ఎస్సై అవిలయ్య గార్లు హాజరైనారు. నాగారం మండల ఎంఈఓ వాసం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు, అదేవిధంగా నాగార మండల ఎస్సై అవిలయ్య గారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి తల్లిదండ్రులకు మరియు కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు, అదేవిధంగా మోడల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు గారు మాట్లాడుతూ విద్యార్థులు గత విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ రిజల్ట్స్ బాగా వచ్చాయి స్టేట్ ర్యాంకు ఆనందదాయకమన్నారు అదేవిధంగా ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం రిజల్ట్స్ కంటే ఇంకా బాగా చదివి మంచి రిజల్ట్స్ తీసుకురావాలని కోరారు, ఇంటర్మీడియట్ విద్య అనేది జీవితంలో చాలా ముఖ్యమైనది మీరు ఏ కెరీర్ చూసుకోవాలో ఏ ఫీల్డ్ లో రాణించాలో ఈ రెండు సంవత్సరాల మీదనే ఆధారపడి ఉంటుందని తెలిపారు, కలలు కనండి హార్డ్ వర్క్ చేయండి గెలవండి ద ఫ్యూచర్ ఈజ్ యువర్ యు అని అన్నారు. ఫ్రెషర్స్ డే లో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలరాజు అధ్యాపకులు రవి సోమసుందర్ లింగరాజు కృష్ణ నాగరాజు వీరన్న అశోక్ నరేష్ లింగయ్య మహేష్ సాధన రాధా సుమారాణి విజయలక్ష్మి తిరుమల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# మనస విద్యా మందిర్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మోటకొండూర్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**



మండలంలోని మనస విద్యా మందిర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందంగా జరుపుకున్నారు. పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ గీతాల మధ్య విద్యార్థినులు ఆడిపాడుతూ పండుగను ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తీగల జయలక్ష్మి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ప్రత్యేకమైన పండుగ. చిన్నారులు సంప్రదాయాలను తెలుసుకోవడం ఎంతో అవసరం" అని తెలిపారు. ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు పండుగల్లో చురుకుగా పాల్గొని సాంస్కృతిక విలువలను కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన బతుకమ్మలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రాంగణం పూల పరిమళాలతో, పిల్లల సందడితో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత సృష్టించి రైతును వ్యవసాయం నుండి దూరం చేయడమే బిజెపి లక్ష్యం:

**నడిగూడెం, సెప్టెంబర్ 19 ,ప్రజా జ్యోతి:**

నడిగూడెం: యూరియా కొరత సృష్టించి రైతులను వ్యవసాయం నుండి రైతులను దూరం చేయడం కొరకే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యూరియా కొత్త సృష్టించిందని తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈనెల 19, 20, 21 తారీకుల్లో వరంగల్ జిల్లా కేంద్రంలో పల్లం కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక శిక్షణా తరగతులలో యూరియా కొరత, అమెరికా నుండి ఎలాంటి పన్నులు లేకుండా పత్తి దిగుమతి చేసుకోవడం కార్పొరేట్లకి వ్యవసాయం అప్పజెప్పడం, అమెరికా అధ్యక్షుడు ట్రంప్కి లొంగి ఉండడం వంటి అనేక విషయాలు ఈ శిక్షణ తరగతులలో చర్చించి రైతంగంని చైతన్యపరచడం కోసం నిర్ణయం తీసుకోనున్నట్టు ఆయన తెలిపారు..




# ఇండ్ల మధ్యలో నిలిచిన నీరు దుర్వాసన భరించలేని గ్రామ ప్రజలు

**అడ్డగూడూరు సెప్టెంబర్19 (ప్రజాజ్యోతి)–:**



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో బస్టాండ్ వద్ద నిలిచిన వర్షపు నీరు వల్ల చానా రోజుల నుండి నీరు నిలవడం వల్ల ఈగలు, దోమలు చేరి దుర్వాసన రావడం జరుగుతుందని గ్రామస్తులు కోరుతున్నారు ఇలాంటివి చిన్న చిన్న సమస్యలు చూసుకోవలసిన బాధ్యత గ్రామపంచాయతీపై ఉంటుంది కానీ పెడచెవున పెడుతున్నారు కనీసం గ్రామ పంచాయతీ సిబ్బంది వర్షాకాలం కారణంగా సీజన్ వ్యాధులతో రోగానికి గురికావడం అవకాశం ఉంటుందని అన్నారు. బ్లీచింగ్ పౌడర్,దోమలకు క్రిమి కీటకాల మందులు స్ప్రే కూడా బజార్లో,సైడ్ మోరీలో బ్లీచింగ్ పౌడర్ వేయట్లేదని గ్రామస్తులు వాపోతున్నారు ఇక్కడ చుట్టూ ఇండ్లు పాఠశాలలకు వెళ్లే చిన్నపిల్లలు స్కూల్ బస్సు కోసం వేచి ఉంటారు ఇంట్లో ఉండలేని వృద్ధులు గ్రామ ప్రజలు కాయ కష్టం చేసి సేద తీర్చుకోవడానికి ఉదయం నుండి రాత్రి వరకు ఇక్కడే కూర్చుంటారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు నీరు తీసేసి ఈగలు,దోమల నుండి రక్షించాలని చుట్టుపక్కల ఇండ్ల ప్రజలు గ్రామస్తులు కోరుతున్నారు.

# శేపూరి రవీందర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



చిట్యాల మాజీ జెడ్పీటీసీ, 1వ వార్డ్ మాజీ కౌన్సిలర్ శేపూరి రవీందర్ అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య రవీందర్ ఇంటికెళ్లి పరామర్శించి అయాన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మెండే సైదులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు బొబ్బలి శివ శంకర్ రెడ్డి, మందడి జనార్దన్ రెడ్డి, జిట్టా బొందయ్య, ఆగు అశోక్, బొలుగూరి సైదులు, ఆవుల ఆనంద్, జిట్టా శేఖర్, గండమల్ల శంకర్, కూనూరు శంకర్ తదితరులున్నారు.

# నాణ్యమైన విద్యుత్ ను అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం







## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డుల్లో నూతన ఏర్పాటు చేసిన నాలుగు ట్రాన్స్ ఫార్మర్ లను ప్రారంభం

**చిట్యాల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డుల్లో నూతన ఏర్పాటు చేసిన నాలుగు ట్రాన్స్ ఫార్మర్ లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో నెలకొన్న లో,వొల్టేజ్ సమస్యను పరిష్కారం దిశగా కృషి చేస్తున్నాము. పట్టణంలోని అసంపూర్తిగా కట్టి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలను త్వరగా పూర్తి చేసి అర్హత ఉన్న పేద వాళ్ళకి కేటాయిస్తాం, పట్టణంలో అవసరం ఉన్న ప్రతీ చోట సి. సి రోడ్లు, డ్రెయినేజీ పనులకు నిర్మాణం చేపడుతాం అని హామీ ఇచ్చారు. చిట్యాల లో బతుకమ్మ కుంటను పునర్ నిర్మాణం చేస్తాం అని తెలిపారు. గడిచిన ప్రభుత్వంలో రాష్ట్రన్ని అప్పుల పాలు చేశారు.... తప్పుతే అభివృద్ధి చేయలేదు.. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదల అభివృద్ధి కోసం నిరంతరం ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రామిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పోకల దేవదాసు, గుడిపాటి లక్ష్మీనరసింహ, మరగోని ఆంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, చిన్న మల్లయ్య, ఎద్దుల పూరి కృష్ణ, సాగర్ల గోవర్దన్, శేపూరి యాదయ్య, బెల్లీ సత్తయ్య, కోనేటి కృష్ణ, సిలువేరు మౌనిక శేఖర్, ఏర్పుల పరమేష్, పోకల అశోక్, విద్యుత్ ఏడి బాల్య నాయక్, ఏ ఈ రవీందర్ రెడ్డి, విద్యుత్ అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ లక్ష్మణ్ కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**



ఆత్మకూరు మండలం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్థానిక ఉపాధ్యాయుడు మజ్జిగ లక్ష్మణ్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. విద్యార్థులలో విజ్ఞానం, విలువలు పెంపొందించడంలో విశిష్ట సేవలందించినందుకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ "విద్యార్థుల విజయమే నా నిజమైన అవార్డు" అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# నేడు కొండ్రపోల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ అంతరాయం

దామరచర్ల, సెప్టెంబర్ 19,( ప్రజాజ్యోతి ): మరమ్మత్తు పనులు చేపడుతున్న నేపథ్యంలో దామరచర్ల మండలంలోని కొండ్రాపోల్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ఆ ఫీడర్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దామరచర్ల విద్యుత్ ఏఈ అబ్దుల్ హబీబ్ తెలిపారు. ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.


# నా భార్య,నా పిల్లలు నాకు కావాలి

## విలేకరుల సమావేశంలో

## భర్త షేక్ రసూల్ ఆవేదన

**సూర్యాపేట టౌన్,సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా నాగారం మండలానికి చెందిన ఓ మహిళను 2015 వ సంవత్సరం లో కులాంతర వివాహం చేసుకున్నా కానీ ఇటీవల తనను పట్టించుకోవడంలేదని వరంగల్ జిల్లాకు చెందిన షేక్ రసూల్ ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివాహం అనంతరం తనకు ఇద్దరు సంతానం కలిగారని,భార్య తనను వద్దనుకున్నా కానీ పెద్దమనుషుల సమక్షంలో పిల్లలను ఇస్తే తీసుకువెళ్తానని తెలిపాడు.రెండేళ్ల క్రితం ఉద్యోగం వచ్చిందని అనంతరం తనను పట్టించుకోవడంలేదని వాపోయారు.ఉద్యోగం రాకముందు చదువుల కోసం లక్షలు ఖర్చు పెట్టి చదివించాను అని వాపోయాడు.గతంలో తనపై హత్యా ప్రయత్నం చేసిందని,ఆమె నుంచి తనకు ప్రాణహాని ఉందని న్యాయం చేయాలని అధికారులను కోరారు.



# దాడులను నిరసిస్తూ న్యాయవాదుల విధుల బహిష్కరణ

**మిర్యాలగూడ సెప్టెంబర్ 19, ( ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర వ్యాప్తంగాన్యాయవాదులపై జరుగుతున్నదాడులకు నిరసనగా ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ పిలుపు మెరకు మిర్యాలగూడ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తు శుక్రవారం కోర్టు సముదాయంలోని ఐదో అదనపు జిల్లా జడ్జి కోర్టు, సబ్ కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు, అదనపు జూనియర్ సివిల్ కోర్ధుల విదులను



బహిష్కరించారు. బార్ అసోసియేషన్ సెక్రటరీ భూపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎల్లయ్య కొంక వెంకన్న, ఎండి.ఇబ్రహీం,దాసరాజు. శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, పరమేష్, కస్తూరి నాగేందర్, కొండల్, ప్రభాకర్, భవాని పాల్గొన్నారు.

# న్యాయవాది అరెస్టు అప్రజాస్వామికం



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిని అక్కడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అదుపులోనికి తీసుకోవడం అప్రజాస్వామిక చర్యని పోలీసుల చర్యను న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. అలాగే నాగర్ కర్నూల్, నాంపల్లి బార్ అసోసియేషన్ ల సభ్యులైన సాయికుమార్, హనుమాన్ నాయక్ లపై ప్రతివాద కక్షిదారులు భౌతిక దాడికి పాల్పడి గాయపరచడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అందుకు నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దీక్షను భగ్నం చేసి అతన్ని అదుపులోకి తీసుకోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ న్యాయపరమైన హక్కును సాధించుకొనుట కొరకు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ శాంతియుతంగా దీక్ష చేస్తున్న న్యాయవాదుల దీక్షను భగ్నం చేయడం దారుణమన్నారు. రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, అధికార ప్రతినిధి కాల్వ పాలేటి బుడిగ నరేష్, నాగపాష, గొల్ల గోపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):



సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని భీమ్ బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మంద కమలాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో విద్యాశాఖ సూపరింటెండెంట్ కు అనుమతి లేని కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్ కు శుక్రవారం వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అనుమతులు లేకుండా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులను కోచింగ్ పేరుతో తల్లిదండ్రులను ప్రలోభ పెట్టి తనకు జిల్లాలో ప్రాంతాలలో ఎటువంటి పెట్టి పాఠశాలల నుంచి తీసుకువెళ్ళి ఎలాంటి కనీస సౌకర్యాలు లేని ఇరుకు గదులలో నిర్బంధ విద్యను కోచింగ్ సెంటర్ల పేరుతో బోధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలకు దూరంగా ఉంచి వారి భవిష్యతును అంధకారం చేసే విధంగా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. విద్యాహక్కు చట్టం 2009లోని ఆర్టికల్ 21(ఏ) ప్రకారం ప్రాథమిక విద్యను అభ్యసించే విద్యార్థులందరు పాఠశాలలోనే విద్యను అభ్యసించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలలకు వెలుపల కోచింగ్ సెంటర్ లు నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్ వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని శ్రీ విజేత కోచింగ్ సెంటర్, మోతే మండలంలోని నామవరం స్టేజి వద్ద సాయి వైష్ణవి కోచింగ్ సెంటర్, బీబీగూడెం (కాశీగూడెంతండ) మండలం మాస్టర్ కోచింగ్ సెంటర్, ఆత్మకూర్ ఎస్ మండలంలోని గ్రామం బొప్పారం శ్రీ సాయి సరస్వతి కోచింగ్ సెంటర్ లు కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు యశ్వంత్, సిద్ధు, రిషి, వినయ్, తరుణ్, నాగ తేజ తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై ఉరివేసుకొని ఆత్మహత్య



చిట్యాల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):

మద్యానికి బానిసై పెద్ద బోయిన రాజు (42) ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు రామన్నపేట గ్రామానికి చెందినవాడు గత మూడు నెలల క్రితం మృతుని భార్య గ్రామమైన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం నందు నివాసమంటూ తాగుడుకు బానిసై ఏ పనులు చేయకుండా తిరుగుతూ కుటుంబా అవసరాల కోసం చేసిన అప్పులు తీర్చలేక బాధపడుతూ జీవితం పైన విరక్తి కలిగి తను కిరాయి ఉంటున్న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుని భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

# యూత్ ఫర్ సేవా సంస్థ సేవలు అభినందనీయం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) యూత్ ఫర్ సేవా సంస్థ సేవలు అభినందనీయం అని మండల విద్యాధికారి సైదా నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక పాఠశాలలో యూత్ ఫర్ సేవా సంస్థ క్లస్టర్ కో ఆర్డినేటర్ చిక్కుళ్ళ చరణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ళ గోవింద్ విద్యార్థిని విద్యార్థులకు 12,000 రూపాయలు విలువచేసే బ్యాగులు, నోటు పుస్తకాలు, కంపాస్ బాక్కులును మండల విద్యాధికారి సైదా నాయక్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్



ఫర్ సేవా సంస్థ విద్యార్థులకు చేస్తున్న సేవలు వినియోగించుకొని చదువులో బాగా రాణించాలని, మంచి పౌరులుగా తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల బ్రహ్మారెడ్డి, ఉపాధ్యాయులు శివకుమార్, సీఆర్పీలు రమేష్, బ్రహ్మం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదవాలి

- మత్తు పదార్థాలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో టై, బిల్లుల పంపిణీ
- చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్

చౌటుప్పల్, సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి )

: విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణతో చదువుకోవాలని చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా ఆధ్వర్యంలో ఆ సంస్థ కోశాధికారి సిలువేరు మంగయ్య సహకారంతో టైలు, బెల్టులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్సై ఉపేందర్ రెడ్డి తో కలిసి విద్యార్థులకు టైలు బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక ఒక లక్ష్యాన్ని ఎంచుకొని, ఆ లక్ష్యసాధన కోసం చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. యువత ప్రస్తుతం చెడు వ్యసనాలకు అలవాటు పడి మత్తు ఇచ్చే గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి ఇతర పదార్థాలకు అలవాటుపడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుం టు న్నారన్నారు. ఎట్టి పరిస్థితిలో మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిస్తే నేరుగా




పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 100కు సమాచారం అందించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు టైలు లు బెల్టులు పంపిణీ చేసిన సిలువేరు మంగయ్య ను ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరందాజ్ జగన్, ఎంఈఓ గురువారావు, మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, డాక్టర్ వేముల నరసింహ, మహమ్మద్ పాషా వెంకటేశం, బోలోజు రాజు చారి, చింతల ప్రభాకర్ రెడ్డి, సిలు వేరు శివ, గట్టు సత్యనారా యణ, సిలువేరు సత్తయ్య, సిలు వేరు గోపాలు, సిలువేరు పాండు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి శ్రీకారం

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూభారతి చట్టం- 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజేషన్ చేసి అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుండి జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో పైలెట్ పద్ధతిన దీర్ఘకాల భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల వారీగా షెడ్యూల్ జారీ చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అనేక మంది రైతులు సాదా దస్తావేజులు, కాగితాల ద్వారా భూములను కొనుగోలు చేశారని, అలాగే సీలింగ్ పట్టాదారుల నుండి భూములు కొనుగోలు చేసి అప్పటినుండి అలాంటి భూములను నిరంతరం సాగు చేస్తూ సంబంధిత రెవెన్యూ రికార్డులలో అనుభవదారులుగా నమోదు అవుతూ వస్తున్నారని, అలాంటి వారికి శాశ్వతంగా సమస్యను పరిష్కరించి సాగు హక్కులను, చట్టబద్ధత కల్పించేందుకు భూ రికార్డులను సమగ్రంగా డిజిటలైజేషన్ చేసేందుకు భూ భారతి చట్టం- 2025 ప్రకారం సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజేషన్ చేసి అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు జారీచేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో భూమిని సర్వే చేసే సమయంలో రైతులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ప్రజలు భూమికి సంబంధించి ఏ సమస్యలు ఉన్నా సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సరైన దస్తావేజులతో సంప్రదించాలని తెలిపారు.



# మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన మహోత్సవం

పెన్ పహాడ్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):



మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన మహోత్సవం శుక్రవారం మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఎం ఈ ఓ నకిరేకంటి రవి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ ఎండిఓ జానయ్య తాశీల్దార్ ధారావత్ లాలు నాయక్, ఇరువురు మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ మార్గదర్శకులని అన్నారు,ప్రతి విద్యార్థిని విద్యార్థులను విద్యలో ముందుకు రానించి వారి భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు కృష్ణ ప్రసాద్, రాజేశ్వరి, భాస్కర్ రావు, లింగయ్య ,షేక్ మంజూరు, వీరారెడ్డి,సునీత, ఇటికల నగేష్, చంద్రకళ,భద్ర రెడ్డి,మహేశ్వరి, శ్రీనివాసరెడ్డి, యాదగిరి,శోభన్ బాబు,త్రివేధ, లక్ష్మీనారాయణ, నల్ల వాణి, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులందరిని సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం నుండి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన మారం పవిత్ర కు,సూర్యాపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన శ్రీపాది ఉపేంద్ర చారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజయ్య, రవీంద్రబాబు, జమాల్ షరీఫ్ , పల్స వెంకన్న, తంగెళ్ల జితేందర్ రెడ్డి,పి ఆర్ టి యు టి ఎస్, సంధ్యాల వినోద్ , పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ,నల్ల శ్రీనివాస్, శివ శంకర్, సైదిరెడ్డి , యు పి ఎఫ్ నరేందర్ , వీరేందర్, రాంజీ, టి జి యు ఎస్, దశరథ,సక్రు నాయక్, డి టి ఎఫ్,ఆనంద భాస్కర్,టీ పి టీ ఎఫ్, కాజా మొహినుద్దీన్ ,రమేష్,టీ పి ఆర్ టి యు, సైదా బాబు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీ లు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జ్ఞానశ్రీ

## సంతోషం వ్యక్తం చేసిన చింతలపాలెం కబడ్డీ క్రీడాకారులు

చింతలపాలెం సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :



చింతలపాలెం కు చెందిన హెచ్ జ్ఞానశ్రీ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. జ్ఞానశ్రీ ప్రస్తుతం చింతలపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. మేళ్లచెరువు మండలంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహకారంతో మేళ్లచెరువు మండల కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ బాల బాలికల సెలక్షన్స్ లో జ్ఞానశ్రీ మెరిసి సూర్యాపేట జిల్లా బాలికల జట్టులో చోటు దక్కించుకుంది. ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల్లో ఆమె సూర్యాపేట జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. జ్ఞానశ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో తండ్రి హనుమంతరావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక కబడ్డీ సంఘాలు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు షేక్ ఉస్మాన్, క్రీడాభిమానులు జ్ఞాన శ్రీ కు శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు పనుల్లో అలసత్వం గతుకుల రోడ్లతో గందరగోళం

## ముందుకు సాగని రోడ్డు పనులు

## రోడ్లపైనే నిలిచిపోయిన డ్రైనేజీ నీరు

## నడవడానికి వీలు లేకుండా పాదాచారుల అవస్థలు

చండూరు సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)



నల్గొండ జిల్లా చండూరు లో రోడ్డు పనులు త్వరగా చేసి, రోడ్డు ప్రక్కల భవనాల శిధిలాలను తొలగించాలని మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేష్ కు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.రోడ్డు వేడెల్పు లో భాగంగా చండూరు హైస్కూల్ చౌరస్తా వద్ద కూల్చిన భవనాల శిధిలాలు షాపులకు అడ్డంగా ఉన్నాయని వాటిని తొలగించి, రోడ్డు ప్రక్కన ఉన్న డ్రైనేజీని ధ్వంసం చేయడం వలన మురుగు నీరు నాలాలోకి వెళ్లకుండా రోడ్డుపైన చేరి రహదారికి ఇబ్బందికరంగా మారింది.రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు, వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని శుక్రవారం చండూరు లోని వ్యాపారులుకోరడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ ని కలిసిన వారిలో సరికొండ రమేష్,గానుగు శ్రీను, బచ్చనబోయిన నర్సింహా, మంచుకొండ నర్సింహా ,నాగబండి శేఖర్, పిశాటి సత్తి రెడ్డి, కాటం యాదయ్య, శ్రీరాముల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములు రియల్ వ్యాపారుల చేతిలోకి

చండూరు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)



నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామంలోని సర్వే నెంబరు 595లో 1992 అప్పటి ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి బి/668/84 ద్వారా సుమారు 155 మంది నిరుపేదలకు భూమిని పంపిణీ చేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు దానిలో కొంతమంది మాత్రమే ఇల్లు నిర్మించుకున్నారు. ఖాళీగా ఉన్న ప్లాట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోకి క్రయ విక్రయాలు చేస్తున్నారని రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం ఆరోపించడం జరిగింది. దీనిపై శుక్రవారం చండూరు ఆర్డీవో శ్రీదేవి కి చండూర్ తాసిల్దార్ చంద్రశేఖర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. గతంలో 7/11/2024లో సమాచార హక్కు చట్టం ద్వారా లేఅవుట్ ప్రకారం మంజూరు చేసిన ఖాళీగా ఉన్న ప్లాట్ల వివరాలు అడగగా సరైన సమాచారం లేకపోవడం, ఖాళీగా ఉన్న ప్లాట్లకు ఇంటి నెంబర్లు కేటాయించి ఇష్టానుసారంగా పన్నులు వసూలు చేస్తున్నారు.వెంటనే వాటిని తొలగించాలని లేనియెడల మిగతా ఖాళి ప్లాట్లకు కూడా నెంబరు కేటాయించాలని కోరడం జరిగింది. దీనిపై అధికారులు సమగ్ర విచారణ చేసి పేదలకు సరియైన న్యాయం జరిగి వారి ప్లాట్లు వారికి కేటాయించే విధంగా తక్షణమే విచారణ జరిపి ఖాళీగా ఉన్న ప్లాట్లను ప్రభుత్వం స్వాధీనపరచుకొని తిరిగి మరల కస్తాల నిరుపేద ప్రజలకు పంచాలని విజ్ఞప్తి.

# ఏపీఆర్ఓ పోస్ట్ కు దరఖాస్తు ఆహ్వానం

నల్గొండ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిపై సహాయ పౌర సంబంధాల అధికారి, పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులలో మార్చి 31, 2026 వరకు పనిచేసేందుకు ఆసక్తి ఉన్న, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఒక సహాయ పౌర సంబంధాల అధికారి, ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో గ్రాఫర్) అవుట్ సోర్సింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఏపీఆర్ఓ పోస్ట్ కు దరఖాస్తు చేసే వారికి జర్నలిజం/పబ్లిక్ రిలేషన్స్లో డిగ్రీ లేదా డిప్లొమాతో పాటు, ఏదైనా సబ్జెక్ట్లో బ్యాచిలర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, డిజిటల్ మీడియా, ఏ ఐ టూల్స్ లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో గ్రాఫర్) గా పనిచేసేందుకు ఏదైనా సబ్జెక్టులో బ్యాచ్ లర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, ఆంధ్రప్రదేశ్/ తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మరియు శిక్షణ సంస్థ సినీ –ఫోటోగ్రఫీ లో జారీచేసిన డిప్లమా లేదా గుర్తించబడిన సమాన అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు. ఏపీఆర్ఓ పోస్ట్ కు నెలకు 36,750 /-రూపాయలు ,పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో గ్రాఫర్) పోస్ట్ కు నెలకు 27,130/- రూపాయల రెమ్యూనరేషన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పై పోస్టులలో మార్చి 31, 2026 వరకు పనిచేసేందుకు ఆసక్తి ఉన్న, అర్హత కలిగిన అభ్యర్థులు సెప్టెంబర్ 25 లోగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పూర్తి వివరాలతో అన్ని ధ్రువపత్రాలను జతచేస్తూ వారి దరఖాస్తులను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరగదని ఆమె స్పష్టం చేశారు. జిల్లాస్థాయి ఎంపిక కమిటీ ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని ఆమె వెల్లడించారు.

# టీచర్, ఆయా ఉద్యోగానికి దరఖాస్తులకు ఆహ్వానం

చిట్యాల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలంలో 2025 26 సంవత్సరంలో బోయగుబ్బ, ఎలికట్టే ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున తాత్కాలిక పద్ధతిలో ఒక ప్రైమరీ టీచర్ ఒక ఆయాను నియమించుట మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరడమైనది. టీచర్ ఉద్యోగానికి విద్య అర్హత ఇంటర్ పాస్ అయి ఉండాలి. డిఈడి, బీఈడీ పూర్తి చేసిన వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును వేతనం 8 వెలు వయసు18నుండి 44సం. ఉండాలి అలాగే ఆయా ఉద్యోగానికి ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి వేతనం 6వేలు ఇవ్వబడును ఈనెల 18 నుండి 22వరకు ఆసక్తిగలవారు చిట్యాల మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సింది మండలం ఎంఈవో పానుగోతు సైదా నాయక్ ప్రకటన లో తెలిపారు. దరఖాస్తు ఫారంలను నుండి డౌన్లోడ్ చేసుకోగలరని తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

**పెన్ పహాడ్ మండలం సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని అనాజీ పురం గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు సూర్యపేట మార్కెట్ కమిటీ చెర్మెన్ కొప్పుల వేణ రెడ్డి శంకుస్థాపన పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మెడిమేలపు దామోదర్ రెడ్డి, ఆర్తి కేశవులు, కరీం,పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండేటి బిక్షం రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య



శివ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అనుములపురి శ్రీనివాస్, భారత్ రెడ్డి, వెంకటనర్సు, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ సిబ్బంది కు వైద్య పరీక్షలు



**చింతలపాలెం, సెప్టెంబర్ 19:**

చింతలపాలెం మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 36 మందికి పైగా రక్త పరీక్షలు, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి వి రామచంద్రరావు, మండల పంచాయతీ అధికారి భూపాల్ రెడ్డి, ఎంఎల్ హెచ్ పి డా. వినయ్ కుమార్, ఏఎన్ఎం సిహెచ్ కళ్యాణి, వైద్య సిబ్బంది, అలాగే గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

మండలంలోని దోతిగూడెం గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున హయత్ నగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 55 మంది విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డు, పెన్ను పెన్సిల్ మరియు టిఎల్ఎం మెటీరియల్ ను అందించారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డి.అప్పారావు గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి




సాయికుమార్, లయన్స్ క్లబ్ కార్యదర్శి జి. మల్లారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, శ్రీనివాస్, దేవా ప్రసాద్, మాణిక్ రెడ్డి, నాగ శంకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, బాలస్వామి, గ్రామస్తులు ముద్దం సత్యం యాదవ్, ప్రసాదం విష్ణు, బాలం మల్లేష్ యాదవ్, బద్దం వెంకట్ రెడ్డి ,బాల్రెడ్డి పగిల యాదిరెడ్డి, మల్లయ్య, ఝాన్సీ భవాని విద్యార్థులు పాల్గొన్నారు.

# 21న 35వ సబ్ జూనియర్ జిల్లా జట్ల ఎంపిక

**హాలియా,సెప్టెంబర్19(ప్రజా జ్యోతి):**

35వ సబ్ జూనియర్ జిల్లా బాల,బాలికల జట్ల ఎంపికను ఈనెల 21 న ఆదివారం దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు భూలోకరావు కార్యదర్శి కర్తయ్య లు తెలిపారు.బాల,బాలికలు 55 కేజీల లోపు బరువు16 సంవత్సరాల వయసులోపు వారు మాత్రమే ఎంపికలో పాల్గొనాలని తెలిపారు.ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు పదవ తరగతి ఒరిజినల్ మేమో ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని కోరారు. క్రీడాకారులు సకాలంలో చేరుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**వలిగొండ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

:రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. శనివారం మండలంలోని పొద్దుటూరు లో సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడంవల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో పేరుకుపోయి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో రోడ్ల సమస్య, డ్రైనేజీల సమస్య, వీధిలైట్ల సమస్య, తోపాటు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు సంభవించి ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకునే పరిస్థితులు లేవని నిధుల లేమితో అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా నూతన పెన్షన్ లేక వృద్ధులు వికలాంగులు వితంతువులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన పెన్షన్లను మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు,దుబ్బ లింగం, భూమి మాధవి, ఏలే కృష్ణ,బూడిద మణెమ్మ, పల్సం బాలయ్య,బత్తుల నరసింహ, కోరబోయిన బుచ్చయ్య, భూమి బాల శంకర్,ఉండ్రాటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.




# శాయిగూడెం గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం

ఆలేరు, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి): ఆలేరు మండలం సాయి గూడెం గ్రామానికి మౌలిక సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ ఆ గ్రామం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఆలేరు మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులు నిమిత్తం సాయి గూడెం గ్రామానికి విచ్చేసిన ఆయనకు బిజెపి నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాయిగూడెం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మహేందర్ గౌడ్ గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసి డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, ఖబ్రాస్తాన్ గ్రామానికి దూరంగా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. గ్రామానికి సమీపంలో వీటిని ఏర్పాటు చేస్తే అంటురోగాలు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్థులు తెలియజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ బైరి నర్సయ్య గౌడ్, గ్రామ ప్రధాన కార్యదర్శి కుండె గణేష్, కార్యదర్శులు ప్యారపు శివకృష్ణ, బీమగాని సంపత్ కుమార్ గౌడ్, యువ మోర్చా అధ్యక్షులు చింతకింది శ్రీధర్, రామోజు అఖిల్ చారి, బైరి లవన్ కుమార్ గౌడ్, పరశురాము, శివకుమార్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# భర్తను హత్య చేసిన భార్య

చివ్వెంల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):చివ్వెంల మండలం కుడకుడ గ్రామంలో సెప్టెంబర్ 17న భర్త వేధింపులు తాళలేక భర్తను చంపిన భార్య.ఈ హత్యకేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో సూర్యాపేట రూరల్ సీ ఐ రాజశేఖర్ వెల్లడించారు.కుడకుడ గ్రామానికి చెందిన పారెల్లి సురేష్ (40) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.సురేష్ తరచూ మద్యం తాగి వచ్చి భార్య ఫారెల్లి శైలజను అసభ్య పదజాలంతో దూషిస్తూ అక్రమ సంబంధం అంటగడుతూ,తరచూ గొడవపడి కొడుతున్నాడని తెలిపారు.భర్త సురేష్ వేధింపులు భరించలేని శైలజ ఎలాగైనా సురేష్‌ను అంతమొందించాలని ప్రాణాళిక రచించి,మరొకరి సహాయంతో భర్త సురేష్‌ను మద్యం తాగి వచ్చిన సమయంలో అతని మర్మాంగాలపై దాడి చేసి కొట్టి హత్య చేసింది.ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు చున్నీతో గొంతు బిగించి ఇనుప బొంగుకువేలాడదీసి ఉరివేసుకున్నారని నమ్మించే ప్రయత్నం చేసిందనీ ఆయన తెలిపారు.పోలీస్ స్టేషన్‌లో సెప్టెంబర్ 18 వ తేదీన ఫిర్యాదు రాగా,మొదట ఈ కేసును 194 బిఎన్ఎస్ఎస్ నమోదు చేయగా,అనంతరం మెడికల్ ఒపీనియన్,సాక్షాధారాలు ఆధారంగా హత్యగా నిర్ధారించారు పోలీసులు.శైలజ సూర్యాపేట పట్టణంలో ఓ కళాశాలలో అటెండర్‌గా పనిచేస్తుంది.హత్యకు ఉపయోగించిన చున్ని,రెండు ఫోన్‌లు సాక్షాలను స్వాధీనం చేసుకున్నారు.కేసు సూర్యాపేటలో రూరల్ సీఐ రాజశేఖర్ నమోదు చేయగా,ఎస్ ఐ వి.మహేశ్వర్ దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కి తరలించారు.



# 24 గేట్ల ద్వారా కొనసాగుతున్న వరద ప్రవాహం

## సాగర్ జలాశయం నీటిమట్టం 587.20 అడుగులుగా ఉంది

## ప్రాజెక్టుకు 2,81,174, క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుంది

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ఉధృతి కొనసాగుతుంది శుక్రవారం సాయంత్రానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 2,81,174,క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్ట్ అధికారులు 24 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. 18 గేట్లను 5 అడుగులు 6 గేట్లను10 అడుగుల మేర ఎత్తి 2,27,256,క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.20 అడుగులవద్ద నీరు నిల్వవుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305.6242 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,089,క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9,500 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8,629 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 300క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.రిజర్వాయర్ నుండి మొత్తం 2,81,377 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# చెరువులో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

- దేవలమ్మ నాగారం చెరువు లో మట్టిని నింపిన స్థలాన్ని పరిశీలన
- ఇరిగేషన్ డి ఈ రాజ వర్ధన్ రెడ్డి



**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి )**

చెరువులో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ డిఈ రాజ వర్ధన్ రెడ్డి హెచ్చరించారు. దేవలమ్మ నాగారం చెరువులో కొందరు వ్యక్తులు మట్టిని నింపి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఇటీవల స్థానిక మత్స్య కార్మికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ డి ఈ రాజవర్ధన్ రెడ్డి దేవలమ్మ నాగారం చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మత్స్య కార్మికులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ జెనమోని రామకృష్ణ, గట్టు సత్యనారాయణ, చింతల నరసింహ, గట్టు అశోక్, గట్టు లింగస్వామి, చింతల గణేష్, గట్టు రమేష్ గట్టు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మహిళా రక్షణ చట్టాల అవగాహన సదస్సు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పోలీసులు ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో గల ఎస్సీ బాలికల వసతి గృహం జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు భద్రత మహిళా రక్షణ చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ షీ టీమ్స్ ఆధ్వర్యంలో మహిళల భద్రతకు మరింత రక్షణ కల్పిస్తుందని విద్యార్థినులు ఒకరి పట్ల ఒకరు సత్రవర్తనతో కలిగి కలిసిమెలిసి ఉండాలని సూచించారు.చదువుల పట్ల శ్రద్ధ వహించి పోటీ తత్వంతో చదువుకోవాలని తల్లిదండ్రులకు విద్యాలయానికి మంచి పేరు తేవాలని ఆశించారు.సైబర్ మోసాలు యాంటీ ర్యాగింగ్ మాదకద్రవ్యాల గురించి వివరించి వీటిని నిర్మూలనలో విద్యార్థినులు ప్రధాన భూమిక పోషించాలని,టెక్నాలజీని అభివృద్ధి కొరకు వాడాలి అని తెలియజేశారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను,మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.వ్యక్తిగత సమాచారం,బ్యాంకు వివరాలు,ఏటీఎం పిన్ నెంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు.వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమం నందు ఎస్సైలు ఏడుకొండలు పిసి రమేష్ హాస్టల్ వార్డెన్ వాణిజ్యోష్ణ పాల్గొన్నారు.



# దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్




## -నిందితుల కారు సీజ్

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**

నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో దొంగతనాలు చేసి పరారీలో ఉన్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు హుజూర్ నగర్ ఎస్సై మోహన్ బాబు శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 01న గరిడేపల్లి మండల పరిధిలోని ఎల్బీనగర్ గ్రామంలో ఒ ఇంట్లో దూరి రూ 20 వేలు దొంగతనం చేసి అదే రోజు హుజూర్ నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామం నందు పేరూరి భాగ్యరాజు అను అతని ఇంటి తాళాలు పగలగొట్టి బంగారం వెండి నగలు దొంగలించారనీ బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. ఇందులో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన బులసార గంగా శివ సాయి, మూసినదా గౌరవి మల్లేశ్వరి కోదాడ టౌన్ పరిసర ప్రాంతంలో సంచరిస్తున్న నమ్మదగిన సమాచారం మేరకు వారిని పట్టుబడి చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వెల్లడించారు. కేసుకు సంబంధించి మిగిలిన నేరస్తులను పట్టుబడి చేసి కేసు పూర్తి చేస్తామని ఎస్ఐ తెలిపారు. నిందితులను పట్టుకున్న వారిలో గరిడేపల్లి ఎస్ఐ నరేష్, సిబ్బంది రాములు నాయక్, గోలి శంబయ్య,నాగరాజు,శ్రీజ పాల్గొన్నట్లు తెలిపారు.

# పోచంపల్లి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు "2 అవార్డులు కైవసం"

త్వరలో 7 బ్రాంచీలు ప్రారంభం

- బ్యాంక్ చైర్మన్ తడక రమేష్

బ్యాంక్ డిపాజిట్లు 257.07 కోట్లు, ఋణాలు 202.62 కోట్లు

- సీఈఓ సీత శ్రీనివాస్

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)

బ్యాంకింగ్ ఫ్రాంటియర్స్ ముంబై ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పోచంపల్లి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు బెస్ట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెస్ట్ కంప్లైంట్స్ ట్రాన్స్ఫర్మేషన్ అవార్డులను కైవసం చేసుకుంది. ఈ అవార్డులను బ్యాంకింగ్ ఫ్రాంటియర్స్ ముంబైవారు గురువారం రోజున గోవాలో నిర్వహించిన జాతీయ కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనంలో గోవా సహకార శాఖ మంత్రి సుబాష్ శిరోడ్కర్, నేషనల్ అర్బన్ కో- ఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ జ్యోతీంద్ర బామ మెహతా చేతుల మీదుగా బ్యాంకు చైర్మన్ తడక రమేష్, సీఈవో. సీత శ్రీనివాస్ లతోపాటు బ్యాంక్ పాలకవర్గ సభ్యులు అందుకున్నారు . ఈ సందర్భంగా చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతూ 15 శాఖలకు విస్తరించి, అతి త్వరలో మరొక 7 బ్రాంచీలను ప్రారంభించనున్నామని తెలిపారు. సీఈవో సీత శ్రీనివాస్ మాట్లాడుతు 31-08-2025 నాటికి బ్యాంకు డిపాజిట్లు 257.07 కోట్లు అని అందులో మంజూరీ చేసిన ఋణాలు 202.62 కోట్లు కలవని తెలిపారు, జాతీయ బ్యాంకులకు ధీటుగా అధునాతన సేవలను ఖాతాదారులకు అందిస్తున్నామని, ఖాతాదారులందరు సైబర్ మోసాల పట్ల జాగ్రత్తతో ఉండాలని కోరారు. బ్యాంకు అవార్డులు గెలుపొందటం పట్ల ఖాతాదారులు, వాటాదారులు, వ్యవస్థాపకులు, గత పాలక వర్గాల సభ్యులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డెరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలె హరిశంకర్, సూరేపల్లి రమేష్, రాపోలు వేణు, , గుండు కావ్య మధు, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, బిట్టు భాస్కర్, మక్తాల నర్సింహ పాల్గొన్నారు.



# నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తాం అధ్యక్ష కార్యదర్శులు షేక్ నాగుల్ మీరా కందుల నాగలక్ష్మి





**మఠంపల్లి, సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ మహాసభలో జరిగిన ఎన్నికల్లో షేక్ నాగుల మీరా సంఘం అధ్యక్షుడిగా,కందుల నాగలక్ష్మి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను పెట్టిన జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ నిరంతరం కార్మికుల సంక్షేమం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్ మియా విలేకరులతో మాట్లాడుతూ,కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు షేక్ నాగుల మీరా ప్రధాన కార్యదర్శి కందుల నాగలక్ష్మి లకు అభినందనలు తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కొత్త నాయకత్వం కృషి చేయాలని కోరారు.

# బరోసా సెంటర్ సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**బాధిత మహిళలకు భరోసా సెంటర్ అండగా ఉంటుంది**

**అభద్రతా భావం ఏర్పడకుండా ధైర్యం కల్పించాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్గొండ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)
లైంగిక వేధింపులకు గురైన బాధిత బాలికలకు, మహిళలకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా కేంద్రంలోని బరోసా సెంటర్ ను సందర్శించికార్యాలయంలోని రికార్డ్స్ , సిబ్బంది నిర్వహిస్తున్న విధులు,పోక్సో అత్యాచారాలకు గురైన మహిళల,పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలు,వైద్య,మానసిక కౌన్సిలింగ్ నిర్వహణ, అవగాహన కార్యక్రమాల పని తీరును పరిశీలించి లైంగిక దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదం తో పని చేయాలనీ, వారికి సామాజిక అభద్రతా భావంఏర్పడకుండా ధైర్యం కల్పించాలనీ అన్నారు. జిల్లాలో పోక్సో అత్యాచార కేసులలో 19 కేసుల్లో 20 మంది నిందితులకు శిక్షలు విధించడం జరిగిందని రాష్ట్రంలో పోలీసు వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో జిల్లా బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కరుణాకర్, బారోసా సెంటర్ ఎస్సై అంజలి, షీ టీమ్స్ ఎస్సై గౌస్, బారోసా సెంటర్ కో ఆర్డినేటర్ నళిని, మరియు సిబ్బంది ఉన్నారు.



# కొబ్బరికాయ వేలం పాటలోని మార్టిగేషన్ ప్రక్రియను తొలగించి తక్షణమే వేలంపాట నిర్వహించాలి

**బిఎస్పీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి వాసుదేవ్**



**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)**

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గత నాలుగు ఐదు సంవత్సరాలుగా గ్రామానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నటువంటి కొబ్బరికాయ వేలంపాట విషయంలో చాలా అవినీతి జరిగిందని బహుజన సమాజ్ పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి వాసుదేవ్ అన్నారు. కొబ్బరికాయ వేలం పాటకు సంబంధించిన మార్టిగేషన్ పేరు చెప్పి, ఏమాత్రం విలువ లేని , ఇల్లీగల్ ప్లాట్ లను మార్టిగేషన్ పేరు చెప్పి ప్రతి ఏటా పది నుంచి 15 లక్షల రూపాయల అవినీతి జరుగుతుందని ఎల్లారెడ్డిగూడెం బిఎస్పి నాయకులు ఆరోపణ చేశారు. వచ్చిన ఆదాయాన్ని ప్రజా సంక్షేమం కొరకు ఉపయోగించకుండా కనీసం గ్రామపంచాయతీ వర్కర్లకు ప్రతినెల సరిగ్గా జీతాలు చెల్లించకుండా , తమ ఇష్టానుసారంగా కొంతమంది వ్యక్తులు ఎంబీలు లేకుండా ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని, ఈ అవినీతిపైన. అడ్డుకట్ట వేసి ఎల్లారెడ్డి గూడ గ్రామ ప్రజలందరికీ కూడా న్యాయం చేయాలని ఉన్నతాధికారులను కోరారు. లేనియెడల గ్రామ ప్రజలందరి పక్షాన వేలం పాట విషయంలో న్యాయం చేకూరే విధంగా. గ్రామంలోని అన్ని పార్టీల అన్ని కుల సంఘాల, యువత నేతృత్వంలో, పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఎల్లారెడ్డిగూడెం బిఎస్పి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి పాలే మహేష్ , గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్, సీనియర్ నాయకులు మేడి అశోక్,నారపాక రాజు, ఇంద్రకంటి లింగస్వామి, సోషల్ మీడియా ఇంచార్జ్ సిరిపంగి భూపాల్ ,మేడి రామలింగం ,దండు ప్రశాంత్, నాగిల్ల సురేష్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుఢ్యానికి దోహదపడతాయి :ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి



**వలిగొండ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుఢ్యానికి ఎంతో ఉపయోగపడతాయని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో ఆరూర్ ఎంపిటిసి పసల జ్యోతి విజయానంద్ సౌజన్యంతో వారి సోదరుడు స్వర్గీయ పసల సంపత్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడల్లో గెలుపు ఓటములే ముఖ్యం కాదు, గెలుపొందడానికి ప్రతి క్రీడాకారుడు కృషి చేయాలని, క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందని, క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. అనంతరం మండలంలోని లోతుకుంట మోడల్ స్కూల్ ను సందర్శించి ఉపాధ్యాయులతో విద్యార్థులతో సమీక్ష నిర్వహించి వారికి కావలిసిన సదుపాయాలు విద్యార్థులకు రవాణా సౌకర్యం కొరకు బస్సు ఏర్పాటుచేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరడంతో వెంటనే అన్ని రకాల సదుపాయాల కల్పనకు హామీ ఇచ్చారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్థానిక రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలలోని పేదింటి ఆడపడుచులకు మంజూరు అయిన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, కుంభం విద్యాసాగర్రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, బాతరాజు బాల్ నర్సింహా, చెరుకు శివయ్య, బద్దం సంజీవరెడ్డి, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహాశీల్దార్ దశరథ, ఎంఈఓ భాస్కర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పరిశీలన....

**హాస్టల్ తనిఖీ, ముందస్తు బతుకమ్మ వేడుకలు, హాస్టల్ లో బస**

**జెడ్పి సీఈవో శోభారాణి**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో చేపట్టిన ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణం పనులను శుక్రవారం యాదాద్రి భువనగిరి జెడ్పీ సీఈవో శోభారాణి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణం పనులను వేగంగా పూర్తి చేయాలని ఆమె తెలిపారు.
అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ ను సందర్శించి హాస్టల్ లోని వంట గదులు, రికార్డులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ముందస్తుగా హాస్టల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో కలిసి ఆడి పాడారు. సాయంత్రం మోటివేషనల్ స్పీకర్ బాబురావు నిర్వహించిన మోటివేషన్ క్లాసుల్లో విద్యార్థులతో కలిసి ఆమె పాల్గొన్నారు. రాత్రి హాస్టల్లోనూ బతక చేశారు. రాత్రి హాస్టల్ లోనే బస చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్ కుమార్, ఎంపీ ఓ ఊట్కూరు అంజిరెడ్డి, తూప్రాన్ పేట్ పంచాయతీ కార్యదర్శి ఏర్పుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానం





**గుండాల సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :**

గుండాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి పి దేవేందర్ రావు పాల్గొని అతని చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మన్నే అగ్గి రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు తన నాణ్యమైన విద్యను అందించడంతో ఐఏఎస్, ఐపీఎస్, సైంటిస్టులు, ఇంజనీర్లు మరియు ఉన్నతమైన పోస్టుల్లో విద్యార్థులు ఉన్నారని అన్నారు. ఏ ఉద్యోగంలో ఉన్నా కూడా గురువుని మించిన దైవం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు గుండాల జెడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ గంధం చంద్రకళ వీరరఘు అనంతారం సుమన్ వస్త్రాకొండూరు రమేష్ అనంతారం శ్రీనివాస్ కోమ్మాయి పల్లి రామనర్సయ్య మరిపడిగ సిహెచ్ యాదగిరి సీతారాంపురం జీ ధనలక్ష్మి వెల్మజాల కే రమేష్ కేజీబీవీ గుండాల కే విజయలక్ష్మి టిజీఎంఎస్ పి మహేష్ లకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అవార్డులు అందుకున్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు జంపాల రాజు బాలరాజు రాజకుమార్ పాల్ హనుమంత్ సుధాకర్ పానుగంటి యాదగిరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

**సూర్యాపేట రూరల్ సీ ఐ రాజశేఖర్**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్ పెట్టి ఇతరుల మనోభావాలు కించపరిచారు అని వచ్చిన ఫిర్యాదుపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశాము అన్నారు.ఇతరుల మనోభావాలు కించపరిచేలా ఫేస్బుక్, వాట్సప్,ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ వంటి ప్లాట్ ఫామ్ సోషల్ మీడియా నందు అనుచిత పోస్టులు పెడితే అలాంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఇతరుల స్వేచ్ఛను మనోభావాలను కించపరిస్తే అవి చట్టరిత్య నేరమని అన్నారు.పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలని ఎవరు కూడా ఇలాంటి వాటివల్ల ఇబ్బందులు పడవద్దని సూచించారు.ప్రతి ఒక్కరు సామరస్యంగా ఉండాలని ఎలాంటి విభేదాలకు పోకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపినారు.

# ఓటర్ల జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

:2002,2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు,ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.కేటగిరీ ఎ- 2002, 2025 రెండింటి జాబితా లోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని,ఈ చర్య స్పష్టంగా సరిపోలిన కేటగిరీగా పరిగణించబడుతుందని తెలిపారు.కేటగిరీ బి-2002 జాబితాలో పేరు లేదు,కానీ వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 కన్నా ముందు అయి ఉండాలని,అటువంటి వారు ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లలో కనీసం ఒక్కటి సమర్పించాలని తెలిపారు.కేటగిరీ సి -2002 జాబితాలో పేరు లేదు,వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 నుండి 2002 మధ్య (తద్వారా 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయస్సు) అటువంటి వారు ఒక స్వీయ డాక్యుమెంట్, కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ మర్పించాలని తెలిపారు.కేటగిరీ డి- 2002లో పేరు లేదు,2004 తరువాత జన్మించినవారు కానీ,2025 జాబితాలో పేరు ఉందంటే ఒక స్వీయ డాక్యుమెంట్,తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు.ఈ నెల 24వ తేదీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు.నిర్దేశిత గడుపులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు,ఈ ఆర్ ఓ లు (ఆర్డీఓలు)వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు,ఎలక్షన్ డి టి వేణు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐమాక్స్ లైట్స్ మంజూరు చేసిన ఎమ్మెల్యే.

**నాగారం,సెప్టెంబర్19 ప్రజా జ్యోతి.**



నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో బంగ్లా గ్రామానికి ఐమాక్స్ మంజూరు చేయడంతో నాగారం బంగ్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ ఐమాక్స్ లైట్స్ ను బంగ్లా చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ రెడ్డి బయ్యం వెంకన్న ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా బంగ్లా గ్రామస్తులు,నాయకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్యమైన రామ్మూర్తి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి,సంజీవరెడ్డి, అనంత ఆచారి,నరేందర్ రెడ్డి, యాకూబ్,బుచ్చిబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తుల శ్రమను గుర్తిద్దాం... వారిని గౌరవిద్దాం..

## పోచంపల్లిలో కుల వృత్తిదారుల సమ్మేళనం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**

అన్ని కుల వృత్తుల శ్రమను గుర్తించి వారిని గౌరవించడం ప్రతి పౌరుని బాధ్యత అని సామాజిక కార్యకర్తలు అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో శాలివాహన, రజక, నాయి బ్రాహ్మణ, మాదిగ (డప్పు, కొమ్ము), కాటికాపరి(బేగరి) , బైడ్ల వర్గాలు కుల వృత్తులు ఒక్కటై సమ్మేళనం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గురువారం రోజున సబ్బండ వర్గాల వృత్తి పనివారల ఐక్య కార్యాచరణ సమితిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూవృత్తి కులాల శ్రమను దోచుకునే వారిని సమైక్యంగా ఎదుర్కొని తమ న్యాయమైన హక్కులను సాధించుకునేలా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల వృత్తుల పనివారు పాల్గొనడం జరిగింది.

